నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
11 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## రైల్వే ఆస్తులకు ఆనుకుని ఉన్న స్థలాలపై

# క్లారిటీ ఇచ్చిన జీఓ నెంబర్-4

- కొత్త జీఓతో గ్రీన్ గ్రేస్‌కు ఉన్న సమస్యలు తొలగినట్లేనా..!
- అనేక అపార్ట్‌మెంట్లపై ఫిర్యాదులున్న గ్రీన్ గ్రేస్ పైనే ఎందుకిలా కక్ష సాధింపు..?
- అందరి చూపు జీఎంసి అధికారుల పనితీరు పైనే..



**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్**

అనుమతి లేకుండా గుంటూరు నగర నడిబొడ్డున పట్టాభి పురంలో చేపట్టిన గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ల నిర్మాణాలపై విజి లెన్స్, పలు నిఘా సంస్థలు దృష్టి సారించారని, అనుమతులకు సంబందించి గ్రీన్ గ్రీస్ అపార్ట్మెంట్ నిర్మాణదారుడైన వైసీపీ నేత అంబటి మురళి అక్రమాలకు పాల్పడ్డారని ఇప్పటి వరకు చేసిన ఆరోపణలకు ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన జిఓతో సమాధాన పరిచింది. రైల్వే శాఖ అనుమతి లేదని, రైల్వే శాఖ ఇచ్చిన ఎన్‌ఓసి వెనక్కి తీసుకుందని, అంబటి మురళి అక్రమాలకు పాల్పడ్డారంటూ అధికార పార్టీ నేతలతో పాటు వైసిపి అంటే గిట్టని వారు, వ్యక్తిగత ఆరోపణలతో పాటు అనేక న్యాయ సంస్థలకు, నిఘా సంస్థలకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అన్ని ఫిర్యాదులను చట్టపరంగా ఎదుర్కొంటూనే తాము తప్పు చేయలేదని, చట్ట ప్రకారమే తమ గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ల నిర్మాణాలకు అనుమతులు తెచ్చుకున్నామని పదేపదే చెబుతున్నప్పటికీ అధికార పార్టీ నేతల ఘిమ్ కరీంపులు ఆగలేదు. ఒకానొక దశలో కొన్ని నిఘా సంస్థల అధికారులు , కొందరు ప్రజా ప్రతినిధులు గ్రీన్ గ్యాస్ అపార్ట్మెంట్ల నిర్మాణదారులపై వ్యక్తిత్వ హననానికి కూడా వెనుకాడ లేదని పలు సంఘటనలను చూస్తే అర్థమవుతుంది. అటువంటి పరిస్థితులలో వందల కోట్ల రూపాయలు పెట్టి నిర్మాణాలు చేపడుతున్న గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ల నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లో ఆగకూడదు అన్న సంకల్పంతో సదరు నిర్మాణదారులు అన్నింటిని పంటి బిగున్న భరించి సహనంతో న్యాయం కోసం, తాము తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం, అప్పట్లో ఈ అధికారి తమకు అనుమతులు ఇచ్చారన్న ఆధారాలతో సహా న్యాయస్థానాలను ఆశ్రయించారు. సిఆర్డిఏ మొదలుకొని జిఎంసి, ఫైర్, పర్యావరణ కాలుష్యం ఇలా అన్ని రకాల అనుమతులు ముందస్తుగానే తీసుకున్నామని వాటికి సంబంధించిన అన్ని ఆధారాలనూ న్యాయస్థానాలకు అప్పట్లోనే అందజేయడం జరిగింది. అప్పట్లో ఓ కీలక ప్రజాప్రతినిధి ఒత్తిడి మేరకు రైల్వే శాఖ ఇచ్చిన ఎన్వోసీ ని రద్దు చేసుకున్నట్లు బహిరంగంగానే చర్చ జరిగింది. గ్రీన్ గ్రేస్ నిర్మాణాలను ఆపేయాలని కొందరు అధికారులు నిరంకుశంగా వ్యవహరించినా.. న్యాయస్థానాలలో తీర్పు ఆలస్యమైనా.. న్యాయమే గెలుస్తుందనే నమ్మకంతో గ్రీన్ గ్రేస్ నిర్మాణదారులు న్యాయస్థానాలను నమ్ముకుని ముందుకు సాగారు. నేడు విజయమూ సాధించినట్లే.

**గ్రీన్ గ్రేస్ ఒక్కటిపైనే ఎందుకింత కక్ష..?**


గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో గుంటూరు నుండి సత్తెనపల్లి రోడ్డులో ఓ అతిపెద్ద బహుళ అంతస్తుల భవనం నిర్మాణం జరగగా అందులో మంచినీటి సరఫరాతో పాటు పలు విషయాలలో నిబంధనలకు నీళ్లు వదిలారని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా గుంటూరు గుంటూరు నగరంలో ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలో జరుగుతున్న పలు అపార్ట్మెంట్లకు,

మిగతా 3వ పేజీలో

## రైతులకు చుక్కలు..
# సర్వేయర్లకు కాసులు

గత ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే రైతులకు చుక్కలు చూపిస్తుంటే.. కొంతమంది సర్వేయర్లకు కాసులు కురిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తున్నామంటూ వసూళ్లకు పాల్పడగా... ప్రస్తుతం ఎల్‌పీ నంబర్ల సవరణ, విడదీయడానికి అందినకాడికి దండుకుంటున్నారు. గ్రామసభల్లో ఫిర్యాదులు రావడమే దీనికి నిదర్శనం. సొమ్మునిచ్చిన వారికి పక్కనున్న భూములు కలుపుతున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. చాలాచోట్ల సర్వేయర్లు, వీఆర్వోలు, ఆర్ ఐ లు. కుమ్మక్కు అవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కాసుల కోసం కక్కుర్తి పడి ఇలాంటి పనులు చేయడం వల్ల ఏ గ్రామంలో , ఏ రైతును కదిలించిన భూ సమస్యలు కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి. ఇటీవల రెవెన్యూ సదస్సులో సమస్యల పరిష్కారం కావడం లేదని కొంతమంది ఉన్నతాధికార దృష్టికి తేవడంతో దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ ఉంటే సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదు అధికారులు ఆయన నిలదీశారు. ఫిర్యాదులు తీసుకుంటున్నారే తప్ప వాటిని పరిష్కరించేందుకు అధికారులు ఏమాత్రం సర్వ తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



గత ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే రైతులకు చుక్కలు చూపిస్తుంటే.. కొంతమంది సర్వేయర్లకు కాసులు కురిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తున్నామంటూ వసూళ్లకు పాల్పడగా... ప్రస్తుతం ఎల్‌పీ నంబర్ల సవరణ, విడదీయడానికి అందినకాడికి దండుకుంటున్నారు. గ్రామసభల్లో

మిగతా 3వ పేజీలో

- కాసులిస్తేనే లోపాల సవరణ
- గ్రామ సభల్లో పూర్ సమస్యలపైనే ఫిర్యాదులు
- రెవెన్యూ మంత్రి హెచ్చరించిన పట్టించుకోని అధికారులు
- సొమ్ము నిచ్చిన వారికే భూములు కలుపుతున్నారు
- ఫిర్యాదులు వచ్చిన పట్టించుకునేది ఎవరు?

## నేడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** మాచర్ల పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ సెంటర్లో నేడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ జరగనుంది అని మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అలాగే శనివారం జరగబోవు విగ్రహావిష్కరణకు వడ్డెర నాయకులు, వడ్డెర సోదరులు,వడ్డెర మహిళలు అధిక సంఖ్యలో హాజరు అవ్వాలనిఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## వివిఐటి అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నూతలపాటి అశోక్ కంటి రెటీనా సంభందిత వ్యాధుల పై చేసిన పరిశోధనలకుగాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. వివిఐటి కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నూతలపాటి అశోక్ రెటినల్ వ్యాధుల గుర్తింపు,వర్గీకరణ సంభందిత నమూనాలపై చేసిన పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ డా. కె.గంగాధరరావు పర్యవేక్షణలో అందించడం ద్వారా ఈ డాక్టరేట్ పొందినట్లుగా తెలిపారు. అనంతరం నూతలపాటి అశోక్ ను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డా.వై. మల్లికార్జున రెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డా. కె. గిరిబాబు, ఐటి విభాగాధిపతి డా. ఆళ్ల కళావతి అభినందించారు.

## మాచర్ల నూతన తహాశీల్దార్‌కు ఘన సత్కారం



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి కిరణ్ కుమార్ ను దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం శాలావాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల నూతన తహశీల్దార్ గా బి. కిరణ్ కుమార్ రావడం గర్వంగా ఉందని, మాచర్ల పట్టణంలో గ్రామాలలో ఉన్న ఇండ్ల స్థలములు భూసమస్యల పరిష్కారానికి తహశీల్దార్ కృషి చేయాలని కొందరు ఈ పట్టణంలో ఇండ్ల స్థలాలు పొలాలు ఇప్పిస్తామని సంఘాలు సభ్యతాల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తూ డబ్బులను దండుకుంటున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదవారికి ప్రభుత్వమే స్థలాలను సంక్షేమ పథకాలను అందిస్తుందని అర్హులైన పేదవారు స్థలాలు పొలాలు సంక్షేమ పథకాల విషయంలో ప్రత్యక్షంగా అధికారులను సంప్రదించి విన్నవించుకోవచ్చని తెలియజేశారు.అభినందనలు తెలియజేసిన వారిలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాచర్ల మాజీ పట్టణ అధ్యక్షులు కందుల రవికుమార్, దళిత సీనియర్ నాయకులు కడియం అన్నారావు, కుక్కమూడి యాకోబు, పశువేముల గ్రామసర్పంచ్ కర్రా చిన రంగయ్య తదితరులు ఉన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గము క్రోసూరు మండలం క్రోసూరు గ్రామానికి చెందిన పోతురాజు వెంకాయమ్మ సుమారు 105 సంవత్సరాలు బ్రతికిన శృతాది వృద్ధురాలు జనవరి 5వ తారీఖు న మృతి చెందడం జరిగింది. ఈమె మృతి పై పలువురు గొప్పగా చర్చించుకోవడం జరిగింది ఈయన బ్రతికినంత కాలం నియమనిష్టలతో తినే ఆహారం లోను నడిచే నడవడికలోనూ ఎంతో జాగ్రత్తగా ఉండి 105 సంవత్సరాల పైన జీవించడం, కంటి చూపు విషయంలో కూడా ఎటువంటి తేడా లేకుండా చురుగ్గా చూడడం గొప్ప విషయం అని చర్చించుకున్నారు అనంతరం ఈమె అంతిక్రియలు ఘనంగా బంధువులు, గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# స్వచ్ఛ నగరాల జాబితాలో గుంటూరు చేరాలి : ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్వచ్ఛ నగరాల జాబితాలో గుంటూరు చేరటమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు ఏటుకూరు రోడ్డు కంపోస్ట్ యార్డ్ నందు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు ఎమ్మెల్యే గళ్ళ మాధవి, కమిషనర్ పులి శ్రీనివాసులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. ఎక్కడ కూడా చెత్త పేరుకొని పోకుండా ఉండటానికి దీనిని ఏర్పాటు చేయటం జరిగిందని, ఇంటి నుండి నేరుగా సేకరించిన తడిచెత్త, పొడిచెత్తను ఇక్కడే వేరు చేసి జిందాల్, మీదేన్ గ్యాస్ ప్లాంట్ కు 120 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్, వైజాగ్, తిరుపతి తదితర%స్త్ర% మహానగరాల్లో ఈ ప్రక్రియ జరుగుతుందని, స్వచ్ఛ నగరాలలో మన గుంటూరు చేరాలి అంటే గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ప్రక్రియ ద్వారానే సాధ్యమని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకి రెండు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లు రాబోతున్నాయని, తొలి స్టేషన్ కు ఈ రోజు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. చెత్త రహిత నగరంగా గుంటూరు తయారు అవ్వాలని లక్ష్యంతో, ఈ స్టేషన్ ను 6కోట్ల 60 లక్షలతో 15 స్థాయి సంఘ నిధులతో నిర్మించబోతున్నామని, వచ్చే 4నెలల కాలంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రాబోతున్నామని ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు.

# మినీ గోకులం షెడ్లను ప్రారంభించిన ఎంపీడీవో రామచంద్ర రావు






**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన పల్లె పండగ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కోనంకి, పాతగణేష్ ని పాడు, బ్రాహ్మణపల్లి, తుమ్మలచెరువు, పెద్ద అగ్రహారం, చిన్న అగ్రహారం, పందిటివారిపాలెం, జూలకల్లు, గుత్తికొండ గ్రామాల్లో చేపట్టిన మినీ గోకులం షెడ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈరోజు ప్రారంభించడం అయినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్రరావు, మేరీ గేస్, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస రెడ్డి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి కోరమట్ల ఆంజనేయులు, క్లస్టర్ ఇంచార్జి యడ్లపల్లి శివ, పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పి రాజేశ్వరి, ఐ.టీ.డీ.పీ మండల కోఆర్డినేటర మేకల మరియబాబు, నందిపాటి శ్రీనివాసరెడ్డి, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# ముక్కోటి ఏకాదశి పండుగను ఘనంగా జరుపుకున్న భక్తులు

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పండుగను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని దేవాలయాలన్నీ తెల్లవారుజాము నుండి భక్తులతో కిక్కిరిసిపోయాయి.ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు దేవాలయాల వద్ద బారులు తీరారు.స్వామి దర్శనం కోసం కొన్ని గంటల క్యూ లైన్ లో వేచి ఉన్నారు. ముఖ్యంగా స్థానిక లక్ష్మీ చెన్నకేశవ దేవాలయం,వీరభద్ర స్వామి దేవాలయం, వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్దా భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉంది.అయినా భక్తులు కొన్ని గంటలు వేచి ఉండి మరి స్వామివారిని దర్శనం చేసుకొని, స్వామివారి రథాలను పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పేదలకు నీవేశ స్థలాలు ఇవ్వాలని తహాశల్దార్‌కు వినతి మేకపోతుల శ్రీనివాసరెడ్డి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం తాసిల్దార్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పట్టణాలలో 2 సెంట్లు, పల్లెలలో 3 సెంట్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రు.5 లక్షలు ఇస్తామన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకోవాలన్నారు. నాటి జగన్ పాలన పై విమర్శలు గుప్పించిన చంద్రబాబు అధికారం చేపట్టాక అదే బాటను అనుసరించటంలో అర్థం లేదన్నారు. నాడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలన్నారు. జగన్ పాలనలో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం కొండపై అన్య మతస్తుల ప్రచారం అంటూ నానా ఆర్భాటం చేసిన నేటి సీఎం చంద్రబాబు, ఇప్పుడు తొక్కిసలాటలో ఆరుగురి ప్రాణాలు పోతే ఇతర అధికారులపై నెపం నెట్టి చేతులు దులుపుకున్న వైనం చంద్రబాబుదన్నారు. అధికారులు మా మాట వినటం లేదంటూ టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు మాట్లాడిన మాటల్లో కూటమీ ప్రభుత్వం విఫలమైనట్టు తేటతెల్లమైందన్నారు. కూటమి ప్రభుత్వ మేర్పడి 7నెలలు గడుస్తున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్ ఆర్ ఓ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, నర్రా రంగస్వామి, మంజుల లక్ష్మయ్య, చిన్న రామయోగి, మాచర్ల మంగయ్య, తలారి మరియదాసు, సీతయ్య, కొణపర్తి బ్రహ్మాచారి, ఆలేటి జార్జి, మేళం దుర్గారావు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంని కలిసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు , మేజర్ న్యూస్ :** గుంటూరు లో ప్రాపర్టీ షో 12వ వార్షికోత్సవానికి విచ్చేసిన నవ్యాంధ్ర రూపకల్ప మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఇన్నర్ రింగ్ రోడ్డు కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ ప్రాంగణంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఘన స్వాగతం పలికారు.



# శాస్త్రీయ పద్ధతిలో వ్యర్ధాల నిర్వహణ జి.టి.యస్ తోడ్పాటు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరంలో శాస్త్రీయ పద్ధతిలో వ్యర్ధాల నిర్వహణకు జి.టి.యస్ (గార్బేజ్ ట్రాన్స్ఫర్ సిస్టం) లు ఉపయోగపడతాయని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక ఏటుకూరు రోడ్డులోని నగర పాలక సంస్థ కంపోస్ట్ నందు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ యం.యల్.ఎ గల్లా మాధవితో 6.60 కోట్లతో నిర్మించనున్న జి.టి.యస్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమైన నగరాలలో గుంటూరు కూడా ఒకటని, అటువంటి నగరాలకు జి.టి.యస్ ల అవసరం ఎంతైనా ఉందన్నారు. జి.టి.యస్ ల ప్రాధాన్యం మేరకు 15వ ఆర్థిక సంఘం గుంటూరు నగరానికి 4 జి.టి.యస్ లను మంజూరు చేయగా, గతంలో వాటి నిర్మాణ పనులు జరగలేదని, ప్రస్తుతం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి చొరవతో జిల్లాలో మొదటి జి.టి.యస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. జి.గి.యస్ ల వలన తడి పొడి చెత్తలను వేరు చేయడంతో పాటు, తడి చెత్తతో బయోగ్యాస్, వర్మి కృపోస్ట్ తయారు చేస్తారని, అలాగే పొడి చెత్తను జిందాల్ కు తరలించుట ద్వారా విద్యుత్ ఉత్పత్తి



- 6.60 కోట్లతో నిర్మించనున్న జి.టి.యస్
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవి
- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

తయారు చేసి, వ్యర్ధాలను సమర్ధవంతంగా నిర్వహించుట జరుగుతుందన్నారు. ప్రస్తుతం నిర్మాణం జరిగే జి.టి.యస్ కు రోజుకు 120 మెట్రిక్ టన్నుల వ్యర్ధాలను ప్రాసెస్ చేసే సామర్ధ్యం ఉందన్నారు. జి.టి.యస్ నిర్మాణ పనులు నాన్యతాప్రమాణాలతో జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షన చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, నగరంలో ఎక్కడా చేత పేరుకుపోకుండా చెత్త సమస్యకు పరిష్కారంగా పశ్చిమ నియోజకవర్గంలో జి.టి.యస్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గృహాల నుండి ఇక్కడకు వచ్చిన వ్యర్ధాలను తడి పొడి వ్యర్ధాలుగా విభజించి ప్రాసెస్ చేయుట జరుగుతుంది. దీని వలన ఎవరికీ ఎటువంటి సమస్యలు రావని ఇప్పటికే ఈ జి.టి.యస్ లను వైజాగ్, విజయవాడ, తిరుపతి నగర పాలక సంస్థ ల యందు ఏర్పాటు చేశారన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్, స్వచ్ఛ గుంటూరు లో భాగంగా గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంకు రావడానికి ఈ జి.టి.యస్ లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 2 జి.టి.యస్ లను నిర్మించానున్నారని, ప్రస్తుతం శంకుస్తాపన చేసిన జి.టి.యస్ 4 నెలల్లో నిర్మాణ పనులు పూర్తిచేస్తామన్నారని తెలిపారు. సదరు కార్యక్రమంలో యస్.ఈ నాగామల్లేశ్వరరావు, సి.యం.హెచ్.ఓ డాక్టర్ పి.జె.అమృత, ఈ.ఈ సుందర రామి రెడ్డి, యం.హెచ్.ఓ రవిబాబు, రాషా ఇన్ఫ్రా ప్రతినిధులు అమర్ రెడ్డి, యస్.యస్ లు, ఎ.ఈ లు శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను దగ్గరుండి పర్యవేక్షించిన నగర కమిషనర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నగర పర్యటనలో నగర పాలక సంస్థ అధికారులు సమన్వయంతో పని చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సి.యం నగర పర్యటన సందర్భంగా శుక్రవారం తెల్లవారు జాము నుండే పర్యటన మార్గాలైన శ్రీ కన్వెన్షన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఆర్.టి.ఓ ఆఫీస్ రోడ్డు, జె.కె.సి కాలేజి రోడ్డు, గుజ్జనగుండ్ల జంక్షన్, హనుమయ్య కంపెని వరకు పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సి.యం పర్యటన ప్రాంతాలలో నగర పాలక సంస్థ చేపట్టిన పారిశుధ్యం, ప్యాచ్ వర్క్ లను, అనధికార బ్యానర్లు, హోర్డింగ్ ల తొలగింపును పరిశీలించి, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిఎం పర్యటనలో నగర పాలక సంస్థ వైపు నుండి ఎటువంటి సమస్యలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రణాళికాబద్దంగా




తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది కేటాయించిన విధుల్లో సి.యం పర్యటన పూర్తి అయ్యే వరకు ఉండాలని ఆదేశించారు. అనంతరం నగరంలోని చుట్టుగుంట సెంటర్ వద్ద గల అన్నా క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవానికి అల్పాహారం, భోజనాన్ని నామమాత్రపు ధరకే అందించేందుకే సంకల్పించి ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లను సమర్ధవంతంగా నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5తో పేదవారి ఆకలిని తీర్చడానికి అన్నా క్యాంటీన్లను ప్రారంభించి ఒదన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో చుట్ట గుంట, మిర్చి యార్డ్, నల్లచెరువు, పల్నాడు బస్టాండ్, ఆర్.టి.ఓ. ఆఫీస్, ఐడి హాస్పిటల్, బస్టాండ్ ప్రాంతాల్లోని 7 అన్న క్యాంటీన్లలో ప్రతి రోజు పేదలకు ఆహారం లభిస్తుందన్నారు. క్యాంటీన్ లో త్రాగునీరు, హ్యాండ్ వాష్ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం చుట్టగుంట సెంటర్ లోని క్యాంటీన్ లో టిఫిన్ చేస్తున్న వారిని ఆహార నాణ్యతపై కమిషనర్ అడిగి తెలుసుకొని, వారు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. సదరు పర్యటనలో డిప్యూటి కమీషనర్ సి.హెచ్ శ్రీనివాసరావు, ఈ.ఈ కోటేశ్వర రావు, ప్రజారోగ్యాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు చుక్కలు.. సర్వేయర్లకు కాసులు

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదులు రావడమే దీనికి నిదర్శనం.

మీరు భూ సర్వేకోసం దరఖాస్తు చేశారు కదా.. నాలుగు రోజుల్లో చేసేస్తాం.. ఈలోపు కొంత నగదు అవసరముంది. మళ్లీ తిరిగిచ్చేస్తాం. లేదంటే చాలా సమయం పడుతుంది. తర్వాత మీ ఇష్టం... రంగయ్య మీ భూమి సర్వే పూర్తయ్యింది. దస్త్రాలు మండల కార్యాలయానికి వెళ్లాలి. పైఅధికారులు పని పూర్తి చేయాలంటే ఎంతకొంత ఇచ్చుకోవాలి కదండీ... త్వరగా చూడండి. ఇలా తెనాలి డివిజన్ పరిధిలోని కొందరు కొందరు సర్వేయర్లు రైతుల నుంచి అందినకాడికి దోచుకుంటున్నారు. సర్వే అనంతరం వెబ్ ల్యాండ్‌లో ఏర్పడిన భూమి తాలూకు హెచ్చుతగ్గులు, ఎల్‌పీ నంబర్లు సరిచేయడానికి, విడదీయడానికి కొందరు సర్వేయర్లు నగదును డిమాండ్ చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇటీవల జరిగిన రీసర్వే గ్రామసభల్లో గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

**ప్రాంతాన్ని బట్టి**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వేలో భూమి సరిహద్దులు, విస్తీర్ణం, మ్యుటేషన్, డివిజన్, పేర్లు, సర్వే నంబర్లు, రైతుల పేర్లు, కొలతల్లో వ్యత్యాసం, కంప్యూటర్లో నమోదు చేయకపోవడం, పట్టా సబ్ డివిజన్ చేయక భూమి మొత్తం ఆ సర్వే నెంబరులో ఉన్నదాన్ని ఒకే రైతు పేరున చూపడం వంటి అనేక సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దేందుకు ప్రాంతాన్ని బట్టి రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు డిమాండ్ చేస్తున్నారు. రైతులకు సమస్యలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించి, అర్జీలు స్వీకరిస్తుంది. ఆ సభల్లో సర్వేయర్లపై ఫిర్యాదులు రావడం అధికారులను విస్మయానికి గురిచేస్తోంది.

**సొమ్ములిచ్చిన వారికి కలిపేశారు**

పొలాలకు సమీపంలోని కాలువ గట్లు, పుంత రోడ్లను, చిన్న, సన్నకారు రైతుల పొలాల్లోని కొంతభాగాన్ని సైతం బడా రైతుల భూమిలో కలిపి చూపించారనే ఆరోపణలున్నాయి. ఒక గ్రామంలో సెంటు భూమికి మంచి డిమాండ్ ఉంది. సర్వే సమయంలో డబ్బులిచ్చిన వారికి కొంత భూమిని కలిపారని, వాటిపై రైతులు గ్రామసభలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గుంటూరు డివిజన్‌లో ఓ గ్రామంలో రైతుకు సంబంధించిన భూమి కుటుంబ కలహాల నేపథ్యంలో వివాదంలో ఉంది. సర్వేయరుకు చేతులు తడపడంతో ఒకరి అనుభవంలో ఉన్నట్లు అనుకూలంగా నివేదిక ఇచ్చారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు ఎంతోమంది రైతులు కొంతమంది సర్వేయర్ల తీరుతో ఇబ్బందులు పడుతున్నారు. మండల రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల్లో విధులు నిర్వహించే కొంతమంది కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం ఉండదని, సొమ్ములిస్తేనే పనులు జరుగుతాయని, లేదంటే లేదని కరాఖండీగా చెప్పడం గమనార్హం. జాయింట్ ఎల్‌పీ ఉన్న వారందరికీ ఎటువంటి చలానా రుసుము చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులకు చేసిన హెచ్చరికలు. మాటలకే పరిమితమయ్యాయి.

## నేడు జీఎంసీలో వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు

**గుంటూరు మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం మందిరంలో ఆయన చిత్రపటానికి నివాళి కార్యక్రమం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొంటారని వెల్లడించారు.



## నేటితో ముగియనున్న సంక్రాంతి సంబరాల పోటీల రిజిస్ట్రేషన్

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : యన్.టి.ఆర్ క్రీడాప్రాంగణం సంక్రాంతి సంబరాల పోటీల రిజిస్ట్రేషన్ కు శనివారం సాయంత్రం వరకు గడువు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ, ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ యన్.టి.ఆర్ క్రీడా ప్రాంగణం నందు ఈ నేల 12 నుండి 15 వరకు సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు చేస్తున్నామని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. నగర ప్రజలకు ఈ నెల 12 ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ముగ్గుల పోటీలు (రంగోలి), మెహంది పోటీలను నిర్వహిస్తున్నా మన్నారు. అదేవిధంగా ఈ నెల 13 వ తేదీ సోమవారం భోగి రోజున తాడులాగుట, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహిస్తు న్నామన్నారు. అలాగే నగర పాలక సంస్థ సిబ్బందికి , పాత్రికేయులకు క్రికెట్, షటిల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. కావున పోటీలలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు వారి పేర్లను పూర్తి వివరాలతో శనివారం సాయంత్రం 7 గంటల నగర పాలక సంస్థ యన్.టి.ఆర్ క్రీడాప్రాంగణం నందు రిజిస్టర్ చేసుకోవాలని, అందుకు ప్రత్యేక కౌంటర్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పోటీలలో రిజిస్టర్ నమోదులో ఏమైనా సందేహాలున్నా క్రీడాప్రాంగణ ఇంచార్జ్ శ్రీనివాస్ 94928 71972, మణికంఠ, 9642983416ల యందు సంప్రదించాలన్నారు.

## రైల్వే ఆస్తులకు ఆనుకుని ఉన్న స్థలాలపై క్లారిటీ ఇచ్చిన జీఓ నెంబర్ -4

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ఓ అతి పెద్ద బహుళ అంతస్తుల భవనానికి అనుమతుల విషయంలో నేటికీ అనేక ఆరోపణలు ఉన్నాయి. అనేక ఫిర్యాదులు ఉన్నాయి. అదేవిధంగా శ్రీనగర్ ఏడవలైన్ లోను, వేలంగిని నగర్ లోనూ, మారుతి నగర్ లోనూ , అరండల పేట లోను, బ్రాడీపేట లోను, లక్ష్మీ నగర్ లోనూ, విద్యానగర్లోనూ, కొత్తపేటలోని, గుంటూరు బైపాస్ పక్కన ప్రముఖ వైద్య సంస్థ నిర్మిస్తున్న భవనంలోనూ అనేక అక్రమాలు ఉన్నాయి. వీటికి సంబంధించి ఇదే మున్సిపాలిటీ అధికారులు పలుమార్లు నోటీసులు జారీ చేసి కూడా నేటికి చర్యలు తీసుకోవడంలో మీనా మేషాలు లెక్కి ఇస్తున్నారు. వీటన్నింటిని ఒక ఎత్తుగా పరిగణించి గ్రీన్ గ్రేస్ బిల్లింగ్ మాత్రమే ఒక ప్రత్యేక కేసుగా నమోదు ఒకే సంస్థ పై ముప్పేట దాడి చేయడం పట్ల అటు అధికార పార్టీ నేతలపైన ఇటు అధికార ఘనం పైన, మరోవైపు నిఘా సంస్థల పైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా అనేక అంశాలలో నగర పాలక సంస్థ అధికారుల తీరు పైన అనేక విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. రోజురోజుకు గుంటూరు నగరపాలక సంస్థ అధికారుల పనితీరుతో రచ్చకెక్కుతోంది. వాస్తవాలు ఎలా ఉన్నప్పటికీ ప్రభుత్వ పెద్దలు గుంటూరు నగరపాల సంస్థ పనితీరు, ప్రస్తుత పరిస్థితులపై సింహావలోకనం చేసుకోకపోతే జీఎంసీ ప్రతిష్ట మరింత మసక బారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**మున్సిపల్ జీవోలో భారీ మార్పులు..**

ప్రభుత్వం ఈనెల తొమ్మిదవ జారీ చేసిన మున్సిపల్ జీఓ ఎం ఎస్ నెంబర్ -4 ప్రకారం బిల్డింగ్ రూల్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటి వరకు అమలులో ఉన్న రైల్వే ట్రాక్ పక్కన కట్టడాలకు రైల్వే ఎన్ ఓ సి, అదేవిధంగా డిఫెన్స్ హద్దుకు దగ్గరగా ఉన్న కట్టడాలకు ఎన్ ఓసీలు పొందుపరచాల్సిన అవసరం ఇక లేదనే అర్ధాన్నిస్తోంది. అలా ఎన్ఓసీలు తొలగించడంతో మునిసిపల్ ప్రమేయంతో ఇకనుండి ఏ నిర్మాణాలను నిలుపుదల చేసే అవకాశాలు లేనట్లుగా తెలుస్తోంది. ఏపీలో భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చేలా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం పట్ల బిల్డర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ బిల్డింగ్ రూల్స్-2017 కింద ప్రతిపాదించిన ముసాయిదాను సవరిస్తూ రక్షణ సంస్థలకు, రైల్వే ఆస్తులకు ఆనుకుని ఉన్న స్థలాల విషయంలో ఆయా విభాగాల అధికారుల నుంచి ఎన్‌వోసీ అవసరం లేదని తెలిపింది. అయితే అధికారులు సూచించిన నియమాలను దరఖాస్తుదారులు అనుసరించాలని సూచించింది. అగ్నిమాపక సేవా నిబంధనలకు లోబడి అనుమతించిన అంతస్థుల్లో మార్పులు లేకుండా భవనం ఎత్తును గరిష్ఠంగా 2మీ. వరకు మార్చుకోవచ్చు అని ముసాయిదాలో పేర్కొంది. అప్రోచ్ రోడ్డులో వంపులు, మలుపులు ఉంటే అగ్నిమాపక వాహనాలు తిరగడానికి వీలుగా టర్నింగ్ సర్కిల్ కనీసం 9.0 మీటర్ల వ్యాసార్థం ఉండాలని తెలిపింది. గ్రౌండ్ లెవల్ మరియు రోడ్డు లెవల్ నుంచి భవనం ఎత్తు 18 మీటర్లు దాటినప్పుడు అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌వోసీ పొందాలని సూచించింది. బేస్‌మెంట్లు 500 చదరపు మీటర్లు అంతకంటే ఎక్కువ విస్తీర్ణం గల ప్లాట్లకు మాత్రమే అనుమతిస్తారని తెలిపింది. పోడియం పార్కింగ్‌కు సంబంధించి పోడియం ఫ్లోర్ గరిష్ఠ ఎత్తు 15 మీటర్లు ఉండాలని తెలిపింది. స్థలం విస్తీర్ణం 10 ఎకరాల కంటే ఎక్కువుంటే సింగిల్ పోడియం అనుమతించరని, పోడియం అంతస్థుల కోసం ఆల్‌రౌండ్ సెట్‌బ్యాక్‌లు ఉండాలని తెలిపింది. అప్రోచ్ రోడ్డు వెడల్పు ఆధారంగా భవనం ఎత్తు ఉండాలని నిర్ణయించింది.

## "12న ఎస్ .హెచ్. ఓ లో రెటి నోపతి ఉచిత పరీక్ష - వైద్య సలహా శిబిరం"

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతినెల రెండవ ఆదివారం నిర్వహిస్తున్న స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరంలలో భాగంగా ఈనెల 12వ తేదీ ఆదివారం "రెటి నోపతి ఉచిత పరీక్ష–వైద్య సలహా శిబిరం– శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఆదివారం ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు2/1 బ్రాడీపేట లోని ఎస్. హెచ్. ఓ .భవనంలో నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరం –శాస్త్రీయ అవగాహన సభలో నేత్ర వైద్యులు డాక్టర్ జి.శివాని ప్రసంగించి, వైద్య సలహాలు అందజేస్తారన్నారు. ఈ సదవకాశాన్ని అధిక రక్తపోటు ,మధుమేహం బాధితులు ,ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

## మండల గ్రామాల్లో ఘనంగా ముక్కోటి ఏకాదశి





దుగ్గిరాల, మేజర్ న్యూస్ దుగ్గిరాల మండల గ్రామాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి ఉత్తర ద్వారా దర్శనాన్ని మహిళలు దర్శించుకున్నారు. గ్రామంలోని చెన్నకేశ్వర స్వామి రైలుపేట శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాల నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారా దర్శనానికి గ్రామంలోని మహిళలు భక్తులు విశేషంగా పాల్గొని దర్శించుకున్నారు. మంచితలపూడి కంటమరాజు కొండూరు చిలువూరు తుమ్మపూడి రేవేంద్రపాడు పెదపాలెం గొడవలు చినపాలెం పేరుగలపూడి మొహరంపూడి ఏమని చింతలపూడి తదితర గ్రామాల్లోని ఆలయాలకు వేకు వజాము నుండే మహిళలు చేరుకుని స్వామివారిని దర్శించుకోగా అర్చకులు వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలను వివిధ రకాల రంగురంగుల విద్యుత్తు దీపాల అలంకారాలతో ఆలయాలను ముస్తాబ్ చేశారు. ఉత్తర ద్వారం దర్శనంతో ముక్తి సోపానం, వైకుంఠ ద్వార స్వామి దర్శనమని, కోటి జన్మల పాపాలను కొనుగోటితో తీసివేసే రోజు అని భక్తుల నమ్మకంతో తెల్లవారుజాము నుండి స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలలో సుప్రభాత సేవతో ప్రారంభించి పంచామృతాభిషేకాలు తదుపరి ఉత్తర ద్వారం దర్శనాన్ని కల్పించడంతో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మినీ గోకులం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**ఈపూరు మేజర్ న్యూస్:–**

పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాల ఉత్పత్తిని పెంపొందించడంలో భాగంగానే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మినీ గోకులం షెడ్లను మంజూరు చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామంలో శుక్రవారం పాడి రైతు సన్నబోయిన వెంకటసుబ్బయ్య కు మంజూరైన మినీ గోకులం షెడ్డు ను ప్రభుత్వ చీఫ్ విప్ జీవి చేతుల మీదగా ప్రారంభించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం నిబద్ధతను చుపుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు, కోడి,పశువుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మినీ గోకులాల ఏర్పాటు ప్రభుత్వం 90% సబ్సిడీ ఇస్తుందని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు, పశుసంవర్ధ శాఖ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకుని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుటుంబ సమేతంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని తిరుమల తిరుపతి దేవస్థానంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శోభారాణి కలిసి శ్రీవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీవారి దేవాలయ ప్రాంగణంలో అదే సమయంలో శ్రీవారి దర్శించుకున్న గురజాల ఎమ్మెల్యే యరపతి నేని శ్రీనివాసరావును కలిశారు. వారిరువురు ఒకే చోట కనిపించడంతో కొందరు తెలుగు దేశం పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## పెనుమూలి గ్రామంలో గోకులం షెడ్డు ప్రారంభం..



దుగ్గిరాల, మేజర్ న్యూస్. దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలి. గ్రామంలో శుక్రవారం నాయుడు సీతయ్య స్వస్థలంలో గోకులం షెడ్డును ప్రారంభించారు. గ్రామీణ జాతీయఉపాధి హామీ పథకం ద్వారా రెండు లక్షల 30, వేలరూపాయలతో నిర్మించిన గోకులాన్ని ఎంపీపీ షేక్.జబీ . న్ , వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, ఈ ఓ పి ఆర్ డి జవహర్లాల్ నెహ్రూ ,పంచాయతీ కార్యదర్శి వెంకటరావు, పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రామనాథం వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుగ్గిరాల మండలంలో 35 గోకులం.లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ, శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్ జబీన్, ఏపీవో మధుబాల ,టీ. అశోక్, ఎం .శ్రీనివాసరావు, కొరిటాల భాస్కరరావు, నందిపాటి జోగారావు, కోటేశ్వరరావు ,కే.సంనేని వాసు బాబు, నూక తోట రవి, సయ్యద్ కరిముల్లా ,రాజశేఖర్ స్వరూపారాణి రత్తయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీని అమలు జరపాలి

### జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రంగారెడ్డి, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి కుమారి




**పెదకాకాని మేజర్ న్యూస్ :–**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు పెదకాకాని సిపిఐ ఆధ్వర్యంలో. మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు పాటిబండ్ల దేవిద్రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటల కుమారిలు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల లబ్దిదారుల్లో 90శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి పట్టణాలలో సెంటు పల్లెల్లో సెంటున్నారా స్థలాలను కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ. 1 లక్ష 80, వేలు మాత్రమే ఇచ్చారన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లేఅవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే ఆగి పొయ్యాయి అన్నారు . ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు . ఇసుక, ఇటుక, ఇనుము, కంకర లతో పాటు గృహోపకరణాల ధరలు పెరిగిన కారణంగా ఇంటి నిర్మాణం భారంగా మారిందన్నారు . కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాలతో పాటు గృహ నిర్మాణానికి ఇస్తామన్న రూ.4 లక్షలు సాలవన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటాయించి, గృహం నిర్మించుకునే వారికి రూ.5 లక్షల ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో సంతకములతో కూడిన వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆర్.మోజేష్, బాబు,రామిశెట్టి శ్రీనివాసరావు, సిహెచ్.విజయలక్ష్మి, గంగ. కోటేశ్వరమ్మ, నాగేశ్వరరావు, అరుణ,గోపి,సుబ్బారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిరామ్‌ని కలిసిన జగ్గారావు, సుబ్బారావు ప్రసాద్

**ఈపూరు మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ని మర్యాద పూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, తెలుగు యువత బొల సుబ్బారావు, వినుకొండ నియోజక వర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి మీసాల ప్రసాద్ లు విలేకరులతో తెలిపారు.

రాష్ట్రంలో పరిచయం అక్కర్లేని వ్యక్తి, కేసులకు భయపడని వ్యక్తి, ముక్కుసూటి తనంతో ముందుకు వెళ్లే వ్యక్తిగా రాష్టంలో పట్టాభికి మంచి పేరు ఉందన్నారు. అటువంటి వ్యక్తులు టీడీపీ లో ఉండడం, మాతో పరిచయం ఉండడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.



# ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద ప్రసాదాలు పంపిణీ

**మంత్రి నారా లోకేష్ సహకారంతో భక్తులకు ప్రసాదాల పంపిణీ**

**10 వేల మందికి ప్రసాదాలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు**

**ప్రతి ఏటా స్థానిక నాయకులతో ప్రసాదాలు పంపిణీ చేయిస్తున్న మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద ఉత్తర ద్వార దర్శనానికి వచ్చిన భక్తులకు మంత్రి నారా లోకేష్ సహకారంతో టీడీపీ నాయకులు శుక్రవారం ప్రసాదాలు పంపిణీ చేశారు. తెల్లవారుజామున నుంచే స్వామి దర్శనంకు వచ్చిన 10 వేల మంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో ప్రతి ఏటా భక్తులకు ప్రసాదాలు అందజేస్తున్నారు. అదే విధంగా ఈ ఏడాది కూడా ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ కూటమి పాలనలోనే ఆలయాలు పూర్వవైభవం సంతరించుకుంటున్నాయని అన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. లక్ష్మినరసింహస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షిచారు. ప్రసాదాలు



పంపిణీ చేసిన వారిలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి , గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, అబ్దుల్ మజీద్, వాకా మాధవరావు, గుంటి నాగరాజు, గోసాల రాఘవ, జొన్నాదుల బాలకృష్ణ, తాడిబోయిన వెంకటేశ్వరరావు, కాటాబత్తుల నిర్మల, సారమేకల గంగాధర్ రావు, తోట శ్రీనివాసరావు, చావలి వుల్లయ్య, కర్నాటి సత్యనారాయణ, గడదాసు రంగారావు, కొత్త శ్రీనివాసరావు, ఆరుద్ర బాజీ, ఆకురాతి లక్ష్మణ్, బత్తుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య**



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

అర్హులైన పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు నివేశన స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నగరంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద ప్రజలకు ఇస్తానన్న ఇళ్ల స్థలాలను మరుగున పడేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిరుపయోగమైన ప్రాంతాలలో స్థలాలు ఇచ్చి పేద ప్రజలను మోసం చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం కూడా ఇంతవరకు నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాల విషయంలో సమాధానం చెప్పడం లేదన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలతోపాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ , మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా నృసింహుని ఉత్తర ద్వార దర్శనం

**శంకు తీర్థానికి బారులు తీరిన భక్తులు**

**భక్తులతో కిటకిటలాడిన మంగళాద్రి క్షేత్రం**


**దాతల సహకారంతో భక్తులకు ప్రసాదాల పంపిణీ**

**పోలీసుల భారీ బందోబస్తు**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్తర ద్వార దర్శనంతో భక్తకోటి పులకించింది. భక్తులు వేలాదిగా తరలిరావడంతో నృసింహుని దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు అర్చకులు ఆలయ ఉత్తర ద్వారం వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను రంగురంగుల పూలమాలతో శోభాయ మానంగా అలంకరించి గరుడ వాహనంపై అధీష్టింపజేసి ప్రత్యేక పూజలు





నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం లో స్వామివార్లను భక్తుల దర్శనానికి అనుమతించారు. ఉత్తర ద్వారం తెరిచే సమయంలో భక్తులు గోవిందా గోవిందా అంటూ చేసిన నామస్మరణంతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఉత్తర ద్వార దర్శనంలో స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో తంజావూరు మహారాజు సమర్పించిన బంగారు శంకుతో తీర్థాన్ని అందజేశారు.

స్వామి వారి శంకు తీర్థం స్వీకరించిన వారికి సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ ఎ. రామకోటిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సుమారు 300 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో



పలువురు దాతలు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి సురేష్ బాబు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పద్మశాలీయ డెవలప్ మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, టీడీపీ జిల్లా కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, డీఎస్పీ మురళీ కృష్ణ , పట్టణ సీఐ వినోద్ కుమార్ లతో పాటు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉన్నత చదువులతో ఉజ్వల భవిష్యత్తు

**-టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య**



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమ శిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం డాన్ బాస్కో ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆకుల జయసత్య మాట్లాడుతూ...తెలుగు వారి పండుగ సంక్రాంతి అని, మూడు రోజుల పాటు ప్రజలంతా ఎంతో ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుంటారన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులు తెలుసు కోవాలన్నారు. డాన్ బోస్కో ఉన్నత పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఎంతోమంది విద్యార్థులు ఇక్కడ చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆమె గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల కోసం ఎంతగానో శ్రమిస్తున్నారని, ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యా విధానంలో పెను మార్పులు తీసుకువచ్చారని, ప్రభుత్వం అందించే సహకారంతో విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నారులకు ఆటలు పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డాన్ బాస్కో ఉన్నత పాఠశాల లో ఎంతమంది విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో డాన్ బాస్కో ఉన్నత పాఠశాల మరింత మంది విద్యార్థులకు విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఫాతిమా రాణి, ఫాదర్ జోష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాటిల్ ( గేదెలు)షెడ్ ప్రారంభం

**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామపంచాయతీ ముస్లిం పాలెం చెందిన షేక్. బాజీ క్యాటిల్ షెడ్డు ( గేదలు ) ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం నుండి రూ. 2.30 లక్షలతో నిర్మించిన క్యాటిల్ షెడ్ ( గేదెలు)ను శుక్ర వారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల శ్రావణి, పంచాయతీ కార్య దర్శి టి.వెంకటేశ్వర రావు, స్థానిక టిడిపి నాయకులు పి. సుబ్బారెడ్డి, కె.తిరు మలరెడ్డి, బుల్లా. మోజేష్, బుల్లా. చుక్కారావు, గడ్డం శ్రీనివాస రావు, షేక్.నాగుల్ మీరా,ఫీల్డ్ అసిస్టెంట్ బుల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.





## విద్యారంగానికి కొత్త రూపాన్ని ఇవ్వడం మంత్రి లోకేష్ బాబుకే సాధ్యం అన్న చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ నిర్మల పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న జీవీ, మక్కెన

కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచీ రాష్ట్ర విద్యారంగానికి మంత్రి లోకేష్ కొత్తరూపుని ఇస్తున్నారని కొనియాడారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. చదువుతో పాటు ఆటలు, సంపూర్ణ వికాసానికి ప్రాధాన్యత ఇచ్చేలా అనేక సంస్కరణలు తీసుకుని వస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలని తెలిపారు. వినుకొండ నిర్మల పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలికలు వేసిన రంగు రంగుల ముగ్గులను తిలకించారు. విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం మాట్లాడిన చీఫ్ విప్ జీవీ మంత్రి లోకేష్ నేతృత్వంలో విద్యాలయాల్లో మౌలిక వసతులు, పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని చెప్పారు. విద్యారంగం సమగ్రాభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయింపులు కూడా పెంచారని గుర్తు చేశారు. ఇదే సమయంలో చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ఉన్నత చదువులు చదువుకోవాలని వారికి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయని, విద్యారులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేదరికం నుంచి ఉన్నత చదువులతో ఉన్నత శిఖరాలకు ఎదగారని, కలాం, ఎన్టీఆర్, లాంటివారు పేద కుటుంబాల నుంచి పైకొచ్చారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తుకు ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులు, పెద్దలు, గురువులను గౌరవించి పూజించాలని, మంచి మంచి ఆశయాలు, భావాలు ఉన్నవారే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని చెప్పారు. అందరూ సేవాభావంతో పనిచేయాలని, తోటివారికి తోడ్పాడాలి, పదిమందికి సాయపడే విధంగా తయారు కావాలని సూచించారు. మన వినుకొండ ప్రాంతంతో పాటు పల్నాడు, రాష్ట్రాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశించిన విధంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని భగవంతుడిని కోరుకుంటున్నానని, తన ఆశీస్సులు కూడా వారికి అందిస్తున్నానని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఆటంకాలు సరికాదు

### బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు

**తెనాలి, మేజర్ న్యూస్**

స్థానిక రజకచెరువు కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను బిఎస్పి గుంటూరు జిల్లా అధ్యక్షుడు కూరపాటి సుబ్బారావు, ఆ పార్టీ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ కారుమంచి సునీల్ సందీప్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రజకచెరువు సెంటర్లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 1996లో శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఆ కాలంలోనే విగ్రహ నిర్మాణానికి అన్ని అనుమతులు విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని మనువాదులు అడ్డుకొని ఇక్కడ విగ్రహం పెట్టకుండా చేయాలని చూడడం హేయమైన చర్య అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను అడ్డుకోవాలని చూస్తున్నా పాలకులు అధికారులపై ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి వస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ సిద్ధాంతాలను కొనియాడుతూ ఆయన ప్రపంచ మేధావి అంటున్న పరిస్థితుల్లో తెనాలి వంటి చైతన్యం కలిగిన ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూడడం సరికాద న్నారు. విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకుంటే బహుజనులు మేధావులు దళిత సంఘాల నాయకుల ఆగ్రహానికి పాలకులు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఎంపీ ఎమ్మెల్యేలు అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి సహకరిస్తే మంచిదన్నారు. ఎన్నికలకు ముందు ఇప్పటి పాలకులు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని చెప్పి నేడు ఆయన విగ్రహాన్ని తొలగించాలని చూడడం మోసపూరిత చర్య అన్నారు. ప్రజల వైపు పాలకులు ఉండాల్సిన అవశ్యకత ఉందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాలని చూస్తే భారీ పోరాటాలు



తప్పవని హెచ్చరించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే మేనిఫెస్టోగా భావించి బిఎస్పి పనిచేస్తుందని వెల్లడించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఆటంకాలు కలిగించే వారిపై తీసుకునే చర్యలు, పోరాటాలు, ధర్నాలు వంటి వాటికి బిఎస్పి పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో తెనాలి నియోజకవర్గ బీఎస్పీ కన్వీనర్ కారుమంచి సునీల్ సందీప్ మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించాలని సంకల్పంతో బిఎస్పి పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశంలో, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అంబేద్కర్ వంటి మహానీయుడు విగ్రహాన్ని పెట్టనీయకుండా చేయాలని చూడడం నీచపు చర్యలుగా చెప్పారు. అమిత్ షా అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. అమిత్ షా పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడడం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణాలకు ఆటంకాలు కలిగించే చర్యలను సహించేది లేదని ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఆ కార్యక్రమంలో దళిత నాయకులు బొనిగల ప్రదీన్, దేవరపల్లి నాగరాజు, పిల్లి తిమోతి, పొందుగల ఆనంద్ బి ఎస్ ఏ యూత్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**పెదకాకాని, మేజర్ న్యూస్ :-**

పెదకాకాని సబ్ స్టేషన్ నందు విద్యుత్తు లైన్ల మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ కు శనివారం అంతరాయం కలుగునని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీ పి హెచ్ ఖాన్ తెలియజేసినట్లు పెదకాకాని విద్యుత్ అధికారి బ్రహ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పెదకాకాని గ్రామం నందు, ఎన్టీఆర్ కాలనీ, వడ్డెర కాలనీ, వెంగళరావు నగర్, పాతూరు, సుందరయ్య కాలనీ, సదాశివ కాలనీ, యువజన నగర్, వెనిగండ్ల రోడ్డు, వెనిగండ్ల ఏరియా నందు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని తెలియజేశారు.

# దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా 2047 కళ్ళ ఆంధ్రప్రదేశ్ : చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

కొండ్రముట్లలో మినీ గోకులం ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ, మక్కెన

సీఎం చంద్రబాబు నాయకత్వంలో 2047 కల్లా అభివృద్ధిలో రాష్ట్రం దేశానికి ఆదర్శ నమూనాగా నిలుస్తుందని స్పష్టం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వైకాపా ఐదేళ్ల పాలనలో అవినీతి, దోపిడీ తప్ప ప్రగతి ఊసెరగని రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి పనులు పరుగులు పెట్టడమే అందుకు నిదర్శనం అన్నారు. ఇదే సమయంలో ప్రజల్లోకి వస్తా అంటున్న జగన్ వచ్చి ఏం మాట్లాడతారు.. పోలవరం, అమరావతి శరవేగంగా పూర్తి అవుతున్నాయని చెబుతారా? మాకు చేతగానివి చంద్రబాబు చేసి చూపిస్తున్నారని చెబుతారా? అని ఎద్దేవా చేశారు. 5ఏళ్లు పాలించి... పోలవరంలో 5% కూడా పూర్తి చేయలేక పోయిన అసమర్థుడు జగన్ అంటూ చురకలు వేశారు. పల్లె పండగలో భాగంగా ఈపూరు మండలం కొండ్రముట్లలో శుక్రవారం గోకులం షెడ్డును మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. వ్యవసాయానికి అనుబంధంగా పశుపోషకులకు చేయూత అందించేందుకు, పాడి పరిశ్రమ ప్రోత్సహానికి ప్రభుత్వం మినీ గోకులాలను ప్రారంభించిందన్నారు. గ్రామాలకు సురక్షిత రోడ్లు, గోకులాలు, తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ అయిదేళ్ల పాలనలో అవినీతితో దుర్మార్గంగా దోచుకున్నారు గానీ, నిరుపేదలను పట్టించుకోలేదన్నారు. పేద కుటుంబాలకు రూ.2.30 లక్షలతో 10% అంటే రూ.23 వేలు చెల్లిస్తే రూ.2.30 లక్షల గోకులం యూనిట్



నిర్మాణం జరిగిందన్నారు. చిన్న, సన్నకారు రైతులకు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉపయోగపడే ఈ గోకులాలను రాష్ట్రవ్యాప్తంగా 25,295 గోకులాలను ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. పల్నాడు జిల్లాలో రూ.16.45 కోట్లతో 715 గోకులాలు నిర్మిస్తున్నారని తెలిపారు. పేదలకు ఉపయోగపడే ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ పొందుతుందన్నారు. 2018లో తెదేపా ప్రభుత్వం గోకులం పథకం కింద పశువులను పెంచేందుకు మినీ షెడ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. అయితే ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అనాలోచిత చర్యతో ఈ పథకాన్ని నిలిపివేశారని మండిపడ్డారు. జాతీయ ఉపాధి హామీ పథకం అనుసంధానంగా గోకులం మినీ షెడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నామని, ఈ ప్రోత్సాహం వెనుక ఆర్థిక ప్రగతి ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. గోకులాల ద్వారా ఆదాయం వస్తుందని, తద్వారా ఆర్థిక ప్రగతి పెరుగుతుందని, రాష్ట్ర ఆర్థిక ప్రగతి కూడా సాధిస్తుందన్నారు. ఇదే సమయంలో నదుల అనుసంధానం మొదలు పెట్టిన మహానేత చంద్రబాబు అన్న చీఫ్ విప్ జీవీ ఆ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో పల్నాడు, ప్రకాశం జిల్లాలు, రాయలసీమ సస్యశ్యామలం అవుతాయి. నదుల అనుసంధానం వల్ల గోదావరి జలాలతో ఒక పంట, కృష్ణా జలాలతో మరో పంట పండించుకునే అవకాశం వస్తుందన్నారు. రెండు నదులతో రెండు పంటలు పండించుకునే మంచి రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, బొల్లాపల్లి రిజర్వాయర్ వినుకొండలో రావడం తమ అదృష్టమని.. ఆ ప్రాజెక్టు ద్వారా పల్నాడు అంతా ఊరురా నీరిచ్చి పంటలు పండించుకునే అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు నాయకత్వంలో మినీ గోకులాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లో ఇలాంటి పథకాలను పేద రైతులకు ఇచ్చినట్లయితే వారి ఆర్థిక ప్రగతికి సోపానం అవుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుని గోకులాన్ని నిర్మించుకున్నారని, ఎక్కడా రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనాన్ని చేకూర్చిందన్నారు.

# మానవత్వం మరిచి విషాద ఘటనపై రాజకీయమా

## డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ విమర్శ



**గుంటూరు మేజర్ న్యూస్ :**

తిరుమలలో జరిగిన విషాద ఘటనపై మానవత్వం మరిచి విపక్ష నేత జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ కుమార్ విమర్శించారు. శవం కనిపిస్తే చాలు రాబందులా వాలిపోవడం ఒకటే అతడికి తెలిసిన రాజకీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్థమాతో బాధపడుతున్న ఒక మహిళ ప్రాణం కాపాడాలని గేట్లు తెరిచిన సమయంలో దురదృష్టవశాత్తు చోటుచేసుకున్న తొక్కిసలాటను చిలువలు పలువుగా చేసి, రాజకీయ స్వార్థం కోసం రాద్ధాంతం చేయడం జగన్‌కు తగదని హితవు పలికారు. జరిగిన దుర్ఘటన అందర్నీ కలచి వేసిందని, అటు తితిదే, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబాలకు పరిహారం కూడా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తిరుమల తొక్కిసలాటకు సంబంధించి గురువారం విడుదల చేసిన ప్రకటనలో వైకాపా, జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. స్వల్ప వ్యవధిలోనే ఉప ముఖ్యమంత్రి, ముఖ్య మంత్రి కూడా తిరుపతికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారని, తిరుమలలో ఎలాంటి ప్రమాదాలు, అవాంఛనీయ ఘటనలు జరగకూడదనే ప్రభుత్వం, తితిదే ఆలోచనగా చెప్పిన డాక్టర్ సురేష్ కుమార్ జగన్ శవ రాజకీయాలు మాత్రం మానుకోవాలని సూచించారు. జగన్, వైపాకా నేతల స్పందనలో బాధితులపై పట్టింపు కంటే రాజకీయంగా బురదజల్లాలన్నదే వారి ఉద్దేశంగా కనిపిస్తోందని వాపోయారు. ఊహాగానాలు, దుష్ప్రచారాలు కాకుండా విషాదానికి దారి తీసిన వాస్తవ పరిస్థితులను ప్రత్యక్ష సాక్షుల ద్వారా కూడా సీఎం చంద్రబాబు తెలుసుకున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు.

# రాష్ట్ర ప్రజల అభివృద్ధి దేశ ప్రజల సంతోషంగా ఉండాలి అని నేను దేవుని కోరుకునేది చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా వినుకొండలో జీవీ, మక్కెన ప్రత్యేక పూజలుపల్నాడు ప్రాంతం, రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని, ప్రజలు సంతోషంగా ఉండాలనే తాను ఎప్పుడూ ఆ భగవంతుడుని కోరుకుంటానని అన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజలందరూ బాగుండి మన సంస్కృతి, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలన్నదే తన ప్రార్థనగా ఉంటుందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వినుకొండ శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామునే ఆలయానికి వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అర్చకులు వేదాశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ముక్కోటి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీవీ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి చాలా పవిత్రమైన, విశేషమైన రోజు అని, వేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకునే రోజు అని తెలిపారు.

# చిలువూరు గ్రామంలో కాటిల్ షెడ్‌ను ప్రారంభించిన దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో శుక్రవారం కాటిల్ షెడ్. ను దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్ ప్రారంభించారు .గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యమ్మ, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్ జబీ న్, ఈవోపీఆర్డి జవహర్లాల్ నెహ్రూ, గ్రామ పార్టీ అధ్యక్షులు తోటకూర సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి ఎం. శరత్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొని కాటిల్ షెడ్‌ను ప్రారంభించారు.

# శ్రీ హరినామ సంకీర్తన బృందం వారిగానసంకీర్తన : గురువుశ్రీ పెరవలివంశీకృష్ణ



**తెనాలి, మేజర్ న్యూస్**

స్థానిక నెహ్రు రోడ్ లోని శ్రీరుక్మిణి సమేతగోవర్ధన స్వామిదేవాలయము, శ్రీఆంజనేయస్వామివారి దేవస్థానం, రజకపేటనందు వీ1ర్లపాటి మురళీకృష్ణ విజయలక్ష్మి దంపతులచే సీతారామస్వామి దేవస్థానము, సుల్తానాబాద్ సీతారామ మందిరములో కొర్నిపాటి సుబ్బారావు శుక్రవారం శ్రీహరినామ సంకీర్తన బృందం వారిచే సంకీర్తన గానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరవలి వంశీకృష్ణ, అందెబాల చంద్ర మౌళి, అందె రాజేశ్వరి,తన్మయి, మాదల సాయిహనుమంతరావు, నాగఅర్చన,రూపశ్రీ, తూనుగుంట్ల దుర్గామల్లేశ్వరి, దంటుశ ర్వాణి, పూజిత, కొప్పురపు అనితమాధవి, నందికంటి రామాంజనేయులు, జయలక్ష్మి,పూజిత, టీవీఎస్ శాస్త్రి, పరుచూరి సుబ్బారావు, వేమవరపు లక్ష్మి సింహారావు సంకీర్తనలలో పాల్గొన్నారు. శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు టి రఘు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రతివారం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానములు సంయుక్త ఆధ్వర్యంలో ప్రజలలో భక్తి భావములను పెంపొందించుటకు గోవర్ధనస్వామి దేవాలయం నందు వారం భజన కార్యక్రమం నిర్వహించబడుచున్నది.

# మన గ్రోమోర్ వారి సంక్రాంతి సంబరాలు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

రెంటచింతల మండలం లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో మన గ్రోమోర్ రెంటచింతల వారు మండల రైతు కుటుంబ నేపథ్యం కలిగిన పదవ తరగతి విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్కూల్ ఫాదర్ పీటర్ పాపయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కోరమాండల్ ఏరియా మేనేజర్ ప్రవీణ్ పిడుగురాళ్ల మార్కెటింగ్ మేనేజర్ జాకీర్ హుస్సేన్, గ్రోమోర్ మేనేజర్ గోపి, సైదా నాయక్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఇందులో మొదటి బహుమతి శిరీష , రెండవ బహుమతి స్పందన బాయి గా నిలిచారు.

# మున్సిపల్ కార్మికులు రిలే దీక్షలు

**పిడుగురాళ్ల,మేజర్ న్యూస్**

రాష్ట్ర సి.ఐ.టు.యు పిలుపుమేరకు పిడుగురాళ్ల పట్టణంలో ఐలాండ్ సెంటర్ వద్ద రిలే దీక్షల శిబిరం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో 16 రోజులపాటు సమ్మె సందర్భంగా ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేస్తామని, కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, తదితర డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు మొగిలి ప్రతాప్, బత్తుల రామారావు, గుంటి నాగేశ్వరరావు, దేవరకొండ మార్తమ్మ, కంపా చిన్న వీరమ్మ కుంభ కృష్ణవేణి, దేవళ్ల వెంకటేశ్వర్లు, గద్దె శ్రీను, కోపరి రమేష్ విజయ్, వేముల శ్రీనివాసరావు, కొక్కెర శ్రీనివాసరావు, కంపా సురేష్, రామయ్య ,రాగిరి శీను, హద్దులు, అనంతలక్ష్మి, కొమర గురవయ్య , పరస మేరీ, ప్రసన్న ,గ్లోరీ, అన్నపూర్ణ దేవి, మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో ముక్కోటి ఏకాదశి

**శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము.**

పెదకాకాని,మేజర్ న్యూస్ :-



పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థా నము నందు ముక్కోటి ఏకాదశి సందర్భముగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను ఉత్తర ద్వార దర్శనమును భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు.ప్రత్యేకముగా పూల అలంకణ చేసిన ట్రాక్టర్ వాహనంపై శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము నరనంది వాహనము మీద మేళతాళముల, బ్యాండ్ మేళం మధ్య పెదకాకాని పుర వీధులలో నిర్వహించినట్లు తెలిపారు.

## తెలుగు విభాగంలో శ్రీనివాసరావుకు పిహెచ్ డి ప్రధానం

ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :-,



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగంలో చిలకమర్తిపై కందుకూరి ప్రభావం అనే అంశంపై పరిశోధన చేసినం దుకు తోట శ్రీనివాసరావుకు డాక్టరేట్ డిగ్రీని ప్రధాన చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు. ఆచార్య ఇ. మాధవి పరిశోధన పర్యవేక్షణలో శ్రీనివాసరావు తన పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా విభాగం అధ్యాపకులు ఆచార్య వరప్రసాద మూర్తి, ఆచార్య కృష్ణారావు లు శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు.

# గోకులం'తో పాడి పరిశ్రమకు చేయూత.

**నందిగామలో గోకులం షెడ్డు ప్రారంభించిన నాయకులు**

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**



గ్రామీణుల జీవితములో భాగస్వామ్యమైన పాడి పరిశ్రమకు చేయూతనిచ్చేందుకు గోకులం షెడ్ లు ఎంతగా తోడ్పాటు అందిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నందిగామా గ్రామంలో గోకుల షెడ్డు ( గేదెల షెడ్) ప్రారంభోత్సవంలో వారు పాల్గొని ప్రసంగించారు. గ్రామంలోని లింగాల శ్రీనివాసరావు చెందిన షెడ్ ను తెదేపా నాయకులు అళ్ళ అమరేశ్వర రావు, కోమటినేని శ్రీనివాస్ రావు, ఆళ్ళ సాంబయ్య తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎన్ఆర్ఇజిఎస్ ఇన్చార్జి ఎపిడి వెంకటనారాయణ మాట్లాడుతూ మండలంలో 27 షెడ్లు మంజూరు కాగా 11 నిర్మాణం పూర్తి చేయడం జరిగిందనారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కూటమీ ప్రభుత్వం ఉపాధి హామీ నిధుల నుంచి గోకుల షెడ్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, హామీ పథకం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి నాదెండ్ల



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి వైకుంఠపురం దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈరోజు తెల్లవారుజామున మంత్రి నాదెండ్ల తెనాలి వైకుంఠపురం గుడి మరియు మారిస్ పేట అప్పలస్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "ముక్కోటి ఏకాదశి పర్వదినం భక్తుల జీవితాల్లో విశేషమైన శుభాన్ని తీసుకురావడమే కాక, దేవాలయ దర్శనం ఎంతో పుణ్యఫలప్రదమని" పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది.

## బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీకి బిసిలు అండగా నిలుస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ లో బీసీల పక్షపాత ప్రభుత్వంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిలిచిపోతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధులు "వడ్డే ఓబన్న" జయంతిని ఆంధ్రప్రదశ్ ప్రభుత్వం తరపున అధికారిక వేడుకగా జరిపేందుకు జీఓ ఇవ్వటాన్ని హర్షిస్తూ, బిసి వడ్డెర నేతలతో కలిసి ఎమ్మెల్యే గళ్ళ మాధవి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని, బీసీల గళాన్ని చట్టసభల్లో వినిపించే అవకాశం కల్పించిన ప్రభుత్వం, మరో ముందడుగు వేసి వడ్డేరుల ఆరాధ్యులు వడ్డేఓబన్న జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించటం పట్ల బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తరపున శనివారం గుంటూరు ఏ కన్వేషన్ లో వేడుకలు నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమానికి బీసీలు పెద్దయెత్తున తరలివచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లె ఈశ్వర్ , వడ్డే వెంకట్, చంద్రగిరి బాబు, బత్తుల గా జాన్ సైదా, చంబేటి మణికుమారి, మల్లె అయ్యప్ప, ఓర్సు శీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పునర్నిర్మాణ నేత చంద్రబాబు : రావిపాటి సాయి కృష్ణ

గుంటూరు, మేజర్ న్యూస్ : తిరోగమనం నుండి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ శుక్రవారం అన్నారు. గుంటూరులో జరిగిన "నేరేడ్కో ప్రాపర్టీ షో " కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని శ్రీ కన్వెన్షన్ లో గల హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ. తో పాటు పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

సంక్రాంతి శుభాకాంక్షలు..
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| వి.వెంకట్‌రెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 8019199991 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 |